# నూతన వధూవరులకు ఆశీర్వదించిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూర్ న్యూస్ వుదయం ఏప్రిల్ 26 :తాండూరు పట్టణంలోని ఆదివారం జరిగిన పలు శుభాకాంక్షలు పాల్గొన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి జీపీఆర్ గార్డెన్స్ లో మిత్రు నాయక్ కోడలి వివాహ వేడుక, వినాయక కన్వెన్షన్ లో బషీరాబాద్ మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి కూతురు వివాహ వేడుక, భవాని ఫంక్షన్ హాల్ లో రాంపూర్ సర్పంచ్ వెంకటరెడ్డి కుమారుని వివాహ వేడుక, ఆర్యవైశ్యలో మారేపల్లి వాస్తవ్యులు రవీందర్ రెడ్డి కూతురు వివాహ వేడుక, రాయల్ ఫంక్షన్ హాల్ లో చంగోల్ వాస్తవ్యులు గోపాల్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలో, తులసి గార్డెన్స్ లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులకు ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వారితోపాటు తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొన్నారు

# ఉమారాణికి విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్అవార్డు ప్రధానోత్సవం




వుదయం న్యూస్ కొండపాక ప్రతి నిధి ఏప్రిల్ 26విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రోజు హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజిఎఫ్ నేషనల్ అవార్డు పొందిన డాక్టర్ పి విజయలక్ష్మి గజల్ బుక్కు "మార్మిక " తెలుగు హిందీ భాషలలో విడుదల కార్యక్రమం ఘనంగా జరిపారు.ఇందులో విశ్వ పుత్రిక కవి అవార్డ్స్ విభాగం లోకొండపాక మండలంలోని మర్పడగ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ఇప్ప ఉమారాణి అవార్డు వరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి నేషనల్ వైస్ ప్రెసిడెంట్, లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్,కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ విజిఎఫ్ సెక్రటరీ, ఐఆర్ఎస్ చీఫ్ కమిషనర్ ఎం నరసింహ, ప్రముఖ సినిమా నిర్మాత కంఠమనేని రవిశంకర్, వి.డి రాజగోపాల్ డైరెక్టర్ మైన్స్ డిపార్ట్మెంట్, ప్రతాప్ రెడ్డి ఎమినేట్ పోయెట్ రైటర్, డాక్టర్ రాధా కుసుమ ప్రెసిడెంట్ కృష్ణ ధర్మాన్న పౌండేషన్ వారు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విశ్వ పుత్రిక గజల్ ఫౌండేషన్ ద్వారా అవార్డు అందుకున్న ఉమారానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వాసవీ మాత జయంతి వేడుకలు...



జగిత్యాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతిని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత మాట్లాడుతూ వాసవీ మాత జయంతి సందర్భంగా ధర్మం అహింస సమానత్వం వంటి మహోన్నత విలువలను ప్రపంచానికి తెలియజేసిన వాసవీ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు వాసవీ మాత చూపించిన సత్య మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం పెంపొందించాలని కోరారు ప్రతి ఏటా వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున వాసవీ మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు భక్తి శ్రద్ధలతో వాసవీ మాత ఉత్సవాలను నిర్వహిస్తూ ధర్మం నీతి సేవా భావం వంటి మహత్తర విలువలను మన జీవితాల్లో ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రవికుమార్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు సంఘ ప్రతినిధులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు






# దళారులను నమ్మి మోసపోవద్దు...

**ఏకీన్ పూర్ లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం...**
**మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి**
**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) రైతులు తాము పండించిన ప్రతి గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు ఆదివారం కోరుట్ల పట్టణంలోని 6వ వార్డు ఏకీన్ పూర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు రైతులు దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దని సూచించారు మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటిఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు ఈకార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ శిరీష శేఖర్ రెడ్డి పాక్స్ సీఈఓ మొహమ్మద్ తాజాద్దీన్ బాబా పాల్గొన్నారు కొనుగోలు కేంద్రం ప్రారంభంపట్ల స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో పాక్స్ సిబ్బంది పలువురుకాంగ్రెస్ నాయకులు స్థానిక రైతులు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పేద మధ్య తరగతి ప్రజల కలల సాకరం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం...



కోరుట్ల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు ఈసందర్భంగా లబ్ధిదారుడు మంద రంజిత్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం జువ్వడి కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ ఏర్పడ్డాక పేద మధ్య తరగతి ప్రజల సొంతింటి కల సాకరం ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమవుతుంన్నారు పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు అందజేస్తామన్నారు ఈ సందర్భంగా ప్రొసీడింగ్స్ తీసుకున్నవారు తొందరగా ఇల్ల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డ వెంకటేష్ గౌడ్ నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ అరుణ్ రావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగని శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు

# విశ్వ శ్రేయస్సు కోరేదే సనాతన ధర్మం...

**బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమారశాస్త్రి...**

**మహిళల సామూహిక కుంకుమార్చనలు...**

**వాసవి జయంతి వేడుకలు...**



**కోరుట్ల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి)**
విశ్వంలోని సర్వ జీవుల శ్రేయస్సు కోరేదే మన సనాతన ధర్మమని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు పురాణ ప్రవర బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి పేర్కొన్నారు వాసవి మాత జయంతి సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక ఉత్సవాలు జరిగాయి అర్చకులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో వాసవిమాత మూల విరాట్టు ఉత్సవ మూర్తికి ప్రత్యేక అభిషేక అర్చన లతో పాటూ మహిళల సామూహిక కుంకుమార్చనలు వైభవంగా నిర్వహించారు ఈసందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి మాట్లాడుతూ మేము మా వర్గం మాత్రమే బాగుండాలి అనే తత్వం కాకుండా సర్వేజనా సుఖినోభవంతు అనే సర్వ మానవ శ్రేయస్సును కోరేది కేవలం సనాతన హిందూ ధర్మమేనని పేర్కొన్నారు ప్రాచీన కాలం నుండి దేవాలయాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు వంటి ధార్మిక కార్యక్రమాల్లో ఆర్యవైశ్యుల త్యాగనిరతి దానగుణం గొప్పదని అభివర్ణించారు కాగా వాసవి మాత జయంతిని వేడుకలు నిర్వహించారు

## బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం చిన్న మెట్పల్లి గ్రామంలో కాలజ్ఞాని శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ కళ్యాణ మహోత్సవం ఆదివారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని స్వామి అమ్మవార్ల ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని వందల సంవత్సరాల క్రితం సమాజంలో ఏ విధమైన మార్పులు రానున్నాయి ఏ విధమైన సంఘటనలు జరగనున్నాయి అనేది ప్రజలకు తెలియజేసినది బ్రహ్మంగారు అని కృష్ణారావు అన్నారు ఆనాడు సమాజంలో ఉన్న అంటరానితనాన్ని రూపుమాపి కుల వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేశారని అన్నారు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలి ఆశీర్వదించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోవిశ్వ బ్రాహ్మణ పూజారులు విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు సభ్యులు స్థానిక సర్పంచ్ ఎండీ రహీం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అర్మూర్ గంగాధర్ మండలం వ్యవసాయమార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి సరికెలా నరేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి**

నంగునూరు ఏప్రిల్ 26 వుదయం మండలంలోని అన్ని గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి తెలిపారు. ఆదివారం బద్దిపడగా గ్రామంలో పాలమకుల PACS ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పేట శంకర్, గ్రామ సర్పంచ్ మంద లక్ష్మి రాజు, PACS కార్యదర్శి రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బాగు శ్రీకాంత్ యాదవ్, ఉపసర్పంచ్ రేపాక రాజేందర్, పంచాయతీ కార్యదర్శి రాజు నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పవన్, డైరెక్టర్లు తిపని రాజేశ్వర్, గాండ్ల రమేష్, ఐలయ్య, రంగు అశోక్ గౌడ్, రంగారెడ్డి, జీవన్ నాయక్, ఆవుల నాగరాజు, కైతి రమేష్, సమ్మి బాబు, తిరుపతి, రాజశేఖర్ రెడ్డి, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ రఘు



మెట్ పల్లి ఏప్రిల్ 26 (వుదయం విలేఖరి) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి ఉమ దంపతుల కుమారుడు అక్షత్ రెడ్డి శృతి వివాహం దేవరాయాంజాల్ లోని జెన్వీ కన్వెన్షన్ హాలులో ఆదివారం జరగగా నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్నేని రఘు తో పాటు నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాతా జయంతి వేడుకలు...



**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**
జగిత్యాల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) శ్రీ జగిత్యాల పట్టణంలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో పాల్గొని పోచమ్మ ఆలయం నుండి వాసవి మాత ఆలయానికి వాసవి కన్యకా పరమేశ్వరి మాతని పల్లకిలో తీసుకొచ్చే కార్యక్రమంలో పాల్గొని పల్లకి మోసి ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత జయంతి ప్రభుత్వ పరంగా నిర్వహించడం హర్షణీయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని మన ధర్మాన్ని మనం ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలన్నారు వైశ్య సంఘం అభివృద్ధికి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయటం జరిగిందని పట్టణంలో అన్ని కుల సంఘాల భవనాలకు నిధులను మంజూరు చేయటం జరిగిందన్నారు వాసవి మాత దయ తో అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతోఉండాలని ఆకాంక్షించారు ఈకార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ బండ శంకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ వైశ్య సంఘం అధ్యక్షులు నవీన్ ప్రధాన కార్యదర్శి బోడ్ల జగదీష్ కోశాధికారి శ్రీనివాస్ ఆలయ చైర్మెన్ రాజేందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమేష్ అరవింద్ సంతోష్ సునీల్ వైశ్య సంఘం సభ్యులు వాసవి మాత భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



కోరుట్ల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి ఆదివారం కోరుట్ల పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చింత శ్రీనివాస్ పడిగేల శ్రీనివాస్ చిటమిల్లి రంజిత్ గుప్తా తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు


## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం





కోరుట్ల ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి) వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయం చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి ఆదివారం కోరుట్ల పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సమీపంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చింత శ్రీనివాస్ పడిగేల శ్రీనివాస్ చిటమిల్లి రంజిత్ గుప్తా తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు


# వికారాబాద్ డిస్టిక్ కొడంగల్

కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నందారం ప్రశాంత్ గుప్త వికారాబాద్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కట్కం శివ కుమార్ గుప్త కొడంగల్ సంఘం అధ్యక్షుడు ఆకుల ప్రవీణ్ కుమార్ గుప్త కొత్త యల్లయ్య గుప్త ఆర్య వైశ్య ట్రస్ట్ అధ్యక్షులు నీల విశ్వనాథం పూరి శేఖర్ మధు కట్కం గౌరీశంకర్ కట్కం వెంకు కట్కం పవన్ కుమార్ కొక్కళ్ల నారాయణ స్వాతి సవిత అనిత మమత ప్రసన్న లక్ష్మి గీత మరియు మున్సిపల్ వైస్ ఛైర్మన్ శంకర్ మరియు కౌన్సిలర్స్ మున్సిలపల్ కమిషనర్ బల్ రామ్ నాయక్. కో ఆప్షన్ నెంబర్ రమేష్ బాబు. మరియు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామినాయక్



ఖానాపురం, ఏప్రిల్ 26
(వుదయం ప్రతినిధి):

బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శీలం రాంబాబు కవిత దంపతుల కుమార్తె వివాహానికి ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గూగులోతూ రామస్వామినాయక్ హాజరై నూతన వధూవరులు తేజస్వినిసంపత్లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ముద్దుంగుల సంపత్, యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్యస్పందన.



వైద్య పరీక్షలు చేయించుకున్న గ్రామ సర్పంచ్ రమేష్.

ఖానాపురం, ఏప్రిల్ 26
(వుదయం ప్రతినిధి):

హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందం ఉచితంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించినట్లు గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 66 మందికి కంటి పరీక్షలను వైద్య బృందం నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, అజహార్, ఈలపొంగు కొమరమ్మ కంటి వైద్య శిబిరం బృందం వివిధ గ్రామాలను పెట్టిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డుల ఏర్పాటు




కాటారం ఏప్రిల్ 26
(వుదయం ప్రతినిధి)

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆదేశాల మేరకు, కాటారం సబ్ డివిజన్ డీఎస్పీ సూర్యనారాయణ పర్యవేక్షణలో కాటారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు చేశారు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రతను పెంపొందించే కార్యక్రమంలో భాగంగా, కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కమలాపూర్ క్రాస్ నుండి కాళేశ్వరం వరకు ఉన్న రహదారిపై, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ బోర్డులను ప్రమాద ప్రదేశాల్లో ఏర్పాటు చేయడం ద్వారా వాహనదారులకు ముందస్తు హెచ్చరికలు అందించి, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఈ చర్య చేపట్టడం జరిగింది ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, అతివేగాన్ని నివారించాలని పోలీసులు సూచించారు

## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




(వుదయం ప్రతినిధి):

మైనారిటీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్ పర్తి మండల కేంద్రంలోని జామా మజీద్ నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు అహ్మద్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖలీల్, ఉపాధ్యక్షుడు హలీం, కోశాధికారి ఇస్మాయిల్, జాయింట్ సెక్రటరీ మహ్మద్ వాజీద్, సంఘం సభ్యులు నయీమొద్దీన్, సర్వర్, సయ్యద్ రఫీక్, ఫైసల్ జ జుబేర్, ఇమాం, కాంగ్రెస్ నాయకులు కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, పెద్దమ్మ నరసింహరాములు, వెంకటస్వామి, గరిగె రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న డా. మట్టా



సత్తుపల్లి ఏప్రిల్ 26
(వుదయం ప్రతినిధి ) :

ఆదివారం సత్తుపల్లి మున్సిపాలిటీ వెంగళరావు నగర్ లో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనందబాబు, సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, ఆర్ఎంపీ డాక్టర్ శాంతా మణి లక్ష్మయ్య నాగుల్ మీరా నాగూర్ బి మీరాభి సాజిదాఅరుణ పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పోశెట్టి.



ఖానాపురం, ఏప్రిల్ 26
(వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మల్యాల పోశెట్టి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం బాధ్యులు పొత్తూరి వెంకట్రావు, గర్రెపెల్లిసోమయ్య, రత్నసాగర్, బాదం కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ప్రభుత్వ సొమ్ము ప్రభుత్వ ఖాతాలో జమ కాకుండా వ్యక్తుల జేబుల్లోకి

అధికారులకు ఫిర్యాదు
చేసిన చర్యలు లేవు
మంత్రి శ్రీధర్ బాబు దృష్టి సారించాలి
నియోజక వర్గ మహిళా విభాగం
అధ్యక్షురాలు కేదారి గీత
మహాదేవపూర్ ఏప్రిల్ 26
(వుదయం ప్రతినిధి)





మహాదేవ్‌పూర్ బాలుర పాఠశాలలో లక్షల విలువైన ప్రభుత్వ సంపద అక్రమంగా వ్యక్తుల జేబుల్లోకి అనే విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని బిఆరెస్ మంథని నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత ఆరోపించారు ఆదివారం ఆమె మాట్లాడుతూ మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న 8 తరగతి గదులను డిస్మాంటిల్ చేయగా వచ్చిన సుమారు రూ. 56 లక్షల విలువైన కలప, ఇతర సామాగ్రిని బహిరంగ వేలం వేయకుండా అక్రమంగా తరలించారని ఆరోపించారు ఏప్రిల్ 19న పాఠశాల గ్రౌండ్ నుండి విలువైన మెటీరియల్‌ను బయటకు తరలించారు అని మండల విద్యాధికారి సంబంధిత శాఖ ఏ ఈ లను వివరణ కోరగా మాకు ఎలాంటి సంబంధం లేదు అని సమాధానం ఇచ్చారు అని అన్నారు ఈ విషయంపై హెడ్‌మాస్టర్ కు ఫోన్ చేస్తే స్పందించడం లేద అని ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డీఈవో లకు ఫిర్యాదు చేసి 4 రోజులైనా ఎలాంటి చర్యలు లేవు అని ఫిర్యాదు తర్వాత కూడా అక్రమ రవాణా కొనసాగిందని ఆరోపించారు రూ. 56 లక్షల విలువైన కలప, రూ. 10 లక్షల వరకు విలువ చేసే మట్టితో కలిపి మొత్తం ప్రభుత్వ సంపద అన్యాక్రాంతమైందని బహిరంగ వేలం నిర్వహించకుండా, సొమ్ము ప్రభుత్వ ఖాతాలో జమ కాకుండా వ్యక్తుల జేబుల్లోకి వెళ్లిందని ఆరోపించారు గ్రామపంచాయతీ పాలక వర్గం, అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు ఇసుక క్వారీల నుండి స్కూళ్ల వరకు ప్రతి దాంట్లో పాలక వర్గం జోక్యం చేసుకుని అక్రమాలకు పాల్పడు తోందని ఆరోపిస్తూ విమర్శించారు నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించి, వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలి అని ఈ అక్రమానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదే కాక మహాదేవ్‌పూర్ ప్రజలు, మేధావులు, యువత ఈ ప్రభుత్వ సంపద పరిరక్షణకు స్పందించాలి అని కోరారు ప్రభుత్వ సంపద అంటే ప్రజల సంపద అని నాకెందుకులే అనుకోకుండా మనది అనే భావనతో అందరూ స్పందించాలని పాలకుల అరాచకాలను అరికట్టే విధంగా మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై మండల విద్యాశాఖ అధికారికి విలేకరులు వివరణ కొనడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?

## ఘనంగా వాసవి మాతా జయంతి వేడుకలు



భూపాలపల్లి ఏప్రిల్ 26
(వుదయం విలేకరి)

భూపాలపల్లి ఐడిఓసి.కార్యాలయంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వాసవి మాతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని వాసవి మాతకు పూల మాలలు వేసి.ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి నాడు అత్యంత వైభవంగా జరుపుకునే శ్రీ వాసవి మాత జన్మదినం ఎంతో పవిత్రమైనదని, పార్వతీ దేవి అవతారమైన వాసవి మాత అహింసా మార్గాన్ని అనుసరించి సమాజానికి శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలిచిన గొప్ప దైవం అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాతా జయంతిని అధికారికంగా జరపాలని ప్రకటించడం చాలా సంతోషమని స్పష్టం చేశారు. ఇది సమాజానికి గౌరవప్రదమైన విషయం మాత్రమే కాకుండా, సమాజంలో అహింసా, ధర్మం, సామాజిక సమానత్వం వంటి విలువలను ప్రోత్సహించే సందర్భంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. జిల్లాలో వాసవి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ వాసవి మాత ఆశీస్సులు లభించాలని కోరుకుంటూ, శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, కౌన్సిలర్లు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

నల్గొండ జిల్లా ఏప్రిల్ 27
వుదయం వార్త ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని నల్లగొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, డీఎస్పీ, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ కార్పొరేటర్ మొయినా, ఎమ్మార్వో తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా 108 మంది మహిళా భక్తులతో కుంకుమార్చన నిర్వహించగా, జిల్లా మహిళా అధ్యక్షురాలు భాగ్యగారు వారికి చీరలను పంపిణీ చేశారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యామా మురళి, జిల్లా గవర్నమెంట్ ప్లీడర్ నాంపల్లి నరసింహ, జిల్లా అధ్యక్షుడు తేలుకుంట్ల చంద్రశేఖర్, మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కనగల్ మండల అధ్యక్షుడు కొత్త మాస ప్రభాకర్, వనమా మనోహర్, వాసవిభవం చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, మిరియాల మహేష్, వనమా రమేష్, ఓం ప్రసాద్, జగని నాగరాజు, ఆర్డీఓ సీసీ సతీష్, తేలుకుంట్ల శ్రీకాంత్, లక్ష్మీశెట్టి శ్రీనివాస్, నల్లగొండ శ్రీనివాస్, నల్లగొండ అశోక్, యామ శారద, వనమా పద్మ, వనమా శ్రీవాణి, దీప్తి తదితరులతో పాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవీ మాత జయంతి

చండూరు మున్సిపల్ కార్యాలయంలో
ఘనంగా వేడుకలు
ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: చైర్‌పర్సన్ డా. కోడి శ్రీనివాసులు
చండూరు, ఏప్రిల్ 26 (వుదయం)




చండూరు పురపాలక సంఘం కార్యాలయంలో ఆదివారం సాయంత్రం వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ *డా. కోడి శ్రీనివాసులు* మాట్లాడుతూ.. సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. చండూరు మున్సిపాలిటీ అభివృద్ధిలో ఆర్యవైశ్యులు తమ వంతు సహకారం అందించాలని, పాలకవర్గం తరపున వారికి ఎల్లప్పుడూ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ఈ వేడుకల్లో వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్ పాల్గొన్నారు. అలాగే కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్సలీమా షరీఫ్ ,నల్గొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తాడిశెట్టి వెంకన్న, తాడిశెట్టి గంగాధర్, తెలుకుంట్ల శ్రీనివాసులు, మంచుకొండ రామూర్తి, వాసరాంబాబు, తాడిశెట్టి అనురాధ, తాడిశెట్టి రజిత, సోమరపు విజయ మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి మాత జయంతి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
నల్గొండ జిల్లా ఏప్రిల్ 27
వుదయం వార్త ప్రతినిధి



నల్లగొండ పట్టణంలోని బీట్ మార్కెట్ రామకోటి స్తూప దేవాలయం మరియు గాంధీ పార్క్‌లో నిర్వహించిన వాసవి మాత జయంతి ఉత్సవాల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని వాసవి మాతను దర్శించుకున్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాసవి మాత ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఆర్యవైశ్య సమాజానికి ఎలాంటి సమస్యలు ఉన్నా, ముఖ్యంగా ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు రామకోటి స్తూప దేవాలయ అభివృద్ధికి గతంలో అన్ని విధాలుగా సహకారం అందించినట్లు తెలిపారు. దేవాలయ విస్తరణకు అవసరమైన స్థలాన్ని కూడా సమకూర్చేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి
హసన్ పర్తి ఏప్రిల్26
(వుదయం ప్రతినిధి):



హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించబడిన చింతల రాధా సమ్మయ్య కొడారి రమ సమ్మిరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం రంగ రంగ వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదల గృహ కలల సాకార పథకం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిర్మించబడిన ఇండ్లను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొత్త ఇళ్లలోకి అడుగు పెట్టిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు, అభినందించి, వారి సొంతింటి కల నెరవేరినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రతి పేద కుటుంబానికి సురక్షితమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా మధ్యలో నిలిచిపోయిన పలు ఇళ్ల నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయడం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు అందించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేపట్టి, ఎవరికీ అన్యాయం జరగకుండా పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేదల గృహ హక్కు సాధన, మహిళా సాధికారత వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగుతోందన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారుల వద్దకు చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరే వరకు ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెన్నెల దయాకర్, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిలుక కుమార్ యాదవ్, బండ చంటి రెడ్డి, వట్టే శ్రీనివాస్ రెడ్డి, చిర్ర విజయ్ కుమార్ గౌడ్, వట్టే బుచ్చిరెడ్డి, రామంచ ఐలయ్య,

అంబాల సమ్మయ్య, ఎంపీ ఓ కరుణాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి విద్యాసాగర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్వీ పోరుబాట

చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..
పరకాల ఏప్రిల్ 26
(వుదయం ప్రతినిధి):




విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు.బీఆర్ఎస్వీ నిర్వహించనున్న పోరుబాటకు సంబంధించిన పోస్టర్‌ను హనుమకొండలోని తన నివాసంలో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం తీవ్రంగా విమర్శించారు.రూ.8 వేల కోట్ల బకాయిలను చెల్లించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లోఉండటంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు కళాశాలలు ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, తెలిపారు. విద్యార్థుల సమస్యల దృష్ట్యా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర,

కాకతీయ యూనివర్సిటీ రజక సంఘం ఇన్‌చార్జ్ కోరపెల్లి రాజేష్, బొమ్మ ఉజ్వల్, నడికూడ మండల అధ్యక్షుడు ధురిశెట్టి రేవంత్, పరకాల రూరల్ అధ్యక్షుడు గొట్టే అజయ్, కంటత్మకూర్ గ్రామ అధ్యక్షుడు గుడికందుల శివ, ఐలోని అభిషేక్, గండ్రకోట పవన్ పాల్గొన్నారు.

## సేవాపథంలో 'గాంధీజీ ఫౌండేషన్'

చలివేంద్రం ప్రారంభం.. వేసవి తాపానికి ఉపశమనం
చండూరు, ఏప్రిల్ 26 (వుదయం):




ఎండలు మండుతున్న వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు గాంధీజీ ఫౌండేషన్ ముందడుగు వేసింది. చండూరు పట్టణ కేంద్రంలో ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు.పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చల్లని తాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ *డాక్టర్ కోడి శ్రీనివాసులు* మాట్లాడుతూ.. వేసవి తీవ్రత దృష్ట్యా సామాజిక బాధ్యతగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా దూరాభారం నుంచి వచ్చే ప్రయాణికులు, నిత్యం శ్రమించే కార్మికులు, సాధారణ ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.
*"సమాజ సేవలోనే నిజమైన తృప్తి ఉంది. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను మా ఫౌండేషన్ తరపున కొనసాగిస్తామని."ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ కేంద్రంలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , భూషిపాక వాసు , కోడి సుష్మ వెంకన్న , కల్లెట్ల మారయ్య, ఖలీల్ , షరీఫ్, మొగుదాల వెంకన్న , పందుల సత్యం, భీమపల్లి శేఖర్ , పున్న ధర్మేందర్, పట్టణ ప్రజలు , ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రథమ మహా సభ గోడ పత్రికలు విడుదల

చర్ల ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి




చర్ల మండల పరిధిలోని ఆర్ కొత్త గూడెం గ్రామంలో పాలెం. చుక్కయ్య అధ్యక్షతన జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంఘం ఏఐయుకేఎస్ ఐక్య రైతు సంఘం ఆల్ ఇండియా ప్రథమ మహాసభలు మే నెల 11, 12, 13 తేదీల్లో ఇల్లందులో జరగబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. మూడు రోజుల పాటు జరిగే సభలకు రైతులు, రైతు సంఘాలు, పార్టీ శ్రేణులు పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని తెలిపారు . ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రైతు కార్మిక వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు సకల జనులను ఐక్యం చేసేందుకే ఇల్లెందు ఉద్యమాల గడ్డమీద ఈ మహా సభ జరుపుతున్నామని తెలిపారు. రైతు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరతో పాటు రైతు పండించిన పంటలకు బీమా తోపాటుగా పండించిన అన్ని రకాల పంటలకు ఖచ్చితమైన రేటు నిర్ణయించేందుకు ఒక చట్టం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం తెలిపారు కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ నాయకుడు సాయన్న, చింతకాయల సరళ, పాలెం నాగరాజు కల్లూరి కృష్ణ, సిమిడి సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీలను మోసం చేసే కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి

చర్ల ఏప్రిల్ 26 వుదయం ప్రతినిధి



ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని చెప్పి ఆదివాసీల వద్ద నిర్మాణ పనులను కాంట్రాక్టుకు తీసుకున్న గుత్తేదారులు నాణ్యతలేని సామాగ్రితో నాసిరకం నిర్మాణాలు చేపడుతూ ఆదివాసీలను మోసం చేస్తున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు కే అభి ఒక ప్రకటనలో తెలిపారు. సిమెంటు, ఇసుక, ఐరన్ రాడ్లు, చిప్స్ నాసిరకమైనవి విక్రయిస్తూ పునాదులకు బదులు డ్రిల్లింగ్ యంత్రంతో రెండు అడుగుల మట్టి తీసి డమ్మీ పిల్లర్లతో ఇంటి నిర్మాణం చేపడుతూ ఆదివాసీలపై ప్రయోగాత్మక నిర్మాణాలు చేపడుతున్నారని మండిపడ్డారు. నిర్మాణ పనులు మొదలుపెట్టి సంవత్సరం కావస్తున్న ఇల్లు పూర్తికాకపోవడంతో వర్షాకాలంలో ఉండడానికి గూడు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## గొల్లగూడెం ఆశ్రమం పాఠశాలలో బడిబాట

దమ్మపేట ఏప్రిల్ 26 (వుదయం ప్రతినిధి ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దుర్గం గొల్ల గూడెం ఆదివారం రోజు ఆశ్రమ పాఠశాల ఆ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బడి బాటను హెచ్ ఎం చంద్రకళ, ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం చంద్రకళ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్యను అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆమె తెలియజేశారు అదేవిధంగా గ్రామస్తులకు పాఠశాల విద్య పట్ల అవగాహన కల్పించి, ఆశ్రమ పాఠశాలల్లో విద్యా విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, వర్కర్లు, పాల్గొన్నారు